

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

ISO 9001:2015 Certified Service Organization
రిజిస్టర్డ్ నెం.113/2024

# వార్తా వాహిని

జూన్ నెల కాపీ

**నెలవారీ పత్రిక**

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ నకు ప్రతిష్టాకరమైన ISO సర్టిఫికెట్ అనుమతి

ISO 9001:2015



మన సంస్థ యెక్క సోషల్ మీడియాని ఫాలో అవ్వండి

VASAVI JAGRUTI INTERNATIONAL

## వాసవి మాస్టర్ కార్డ్

**ఉపయోగంపై విజయవాడలో 50 మంది ఆర్యవైశ్య డాక్టర్ల అవగాహన సదస్సు విజయవంతం**




An. Vasavi Jagruti*VJF
Dr. తిరివీధి వేణుగోపాల్
Founder President

అడ్రస్ :
వాసవి జాగృతి ఇంటర్నేషనల్
17-175, ఇంద్రప్రస్థ, ఏలూరు.
92981044599, 9281144599

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ నకు ISO సర్టిఫికెట్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్‌నకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులతో ప్రతిష్టాకరమైన ISO సర్టిఫికెట్ సంస్థకు వచ్చిందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు An.తిరివీధి వేణుగోపాల్ గారు తెలియచేసారు. ఈ సర్టిఫికెట్ ద్వారా సంస్థ యొక్క ప్రాధాన్యం మరింత పెరిగి మరింత సేవలు చేసేందుకు దోహదపడుతుందని తెలియచేసారు.

## ప్రత్యేకమైన వాసవి మాత చిత్రపటాన్ని డిజైన్ చేయించిన వాసవి జాగృతి ఇంటర్నేషనల్



వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు ప్రత్యేకంగా సంస్థకు సంబంధించిన బ్యానర్‌లో గానీ, ఫొటోలో గానీ ఉపయోగించుకునేందుకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి చిత్రపటాన్ని ఒక ఆర్టిస్టుచే డిజైన్ చేయించడం జరిగినది. ఇక నుండి సంస్థ గానీ, సంస్థలో గల క్లబ్‌ల వారు ఈ అమ్మవారి పటాన్ని ఉపయోగించుకోవాలని తెలియచేసారు. అమ్మవారి చిత్ర పటమును కావలసినవారు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ నకు నీతిఅయోగ్ వారి దర్పన్ లో అనుమతి

వాసవి జాగృతి ఇంటర్నేషనల్‌నకు భారత ప్రభుత్వానికి సంబంధించిన ప్రతిష్టాకరమైన నీతిఅయోగ్ వారి దర్పన్ లో అనుమతి వచ్చిందని తెలియచేసారు. దీని ద్వారా భారత ప్రభుత్వం ద్వారా సంస్థ ద్వారా మరింత సేవలు నిర్వహించేందుకు గొప్ప సదవకాశం లభించిందని సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ An.తిరివీధి వేణుగోపాల్ గారు తెలియచేసారు.

## మొట్టమొదటి వి.జె.ఎఫ్ క్లబ్ గా వాసవి జాగృతి క్లబ్ వి.జె.ఎఫ్ భీమవరం

ఆర్యవైశ్యుల ఆత్మగౌరవ నినాదంతో ప్రారంభించిన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ చరిత్రలో మొట్టమొదటి **VJF** క్లబ్ భీమవరం ది.**21-06-24** తేదిన నూతన క్లబ్‌ను అంగరంగ వైభవంగా భీమవరం మర్చంట్స్ అసోసియేషన్ భవనము నందు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ An.తిరివీధి వేణుగోపాల్ గారు విచ్చేసారు. గౌరవ అతిధిలుగా ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ An.నాగసూరి మురళీమోహనరావు గారు పాల్గొన్నారు.ఈ క్లబ్ నకు నూతన అధ్యక్షులుగా An.పత్రిపాటి శ్రీను, సెక్రటరీగా An.సబ్బిశెట్టి శ్రీనివాస్, ట్రెజరర్‌గా An.సంకా అనంత గోపాలం గార్లు మరియు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. నూతన కార్యవర్గానికి విచ్చేసిన ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి జాగృతి సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.







## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆశయాలలో ఒకటైన కౌన్సిలింగ్‌లో భాగంగా **19** సంవత్సరాల ఆర్యవైశ్య అమ్మాయి ఆవేశంతో, ఆకర్షణతో వేరే వ్యక్తితో ప్రేమ పేరుతో ఉండగా ఈ విషయం తల్లిదండ్రులకు తెలిసి వారు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ను సంప్రదించగా సైకాలజిస్ట్, ప్రెసిడెంట్ An.తిరివీధి వేణుగోపాల్ గారు ఆ పాపకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. శ్రీ వాసవి అమ్మవారి జీవిత చరిత్ర, ఆర్యవైశ్య కులం యొక్క గొప్పదనం, అమ్మవారు ఏ ఉద్దేశ్యంతో ప్రాణత్యాగం చేశారు, కులాంతర, మతాంతర వివాహాల వలన భవిష్యత్‌లో పడే ఇబ్బందులు, అమ్మానాన్నల యొక్క ప్రేమను, ఈ వయస్సులో తీసుకున్న నిర్ణయం ఏ విధంగా తప్పో అని కౌన్సిలింగ్ చేయడం జరిగింది. కౌన్సిలింగ్ అనంతరం ఆపాప సర్ నాకు ఇప్పటివరకు ఎవరూ ఇలా చెప్పలేదు ఆర్యవైశ్య కులంలో పుట్టడం అనేది ఎంత గొప్పదో తెలియచేసారు. కులానికి కళంకం తెస్తే ఎంత పాపమో తెలియచేసారు. ఇక నుండి అమ్మానాన్నల మాట వింటాను. ఇకపై జీవితంలో ఎటువంటి ఆకర్షణల జోలికి వెళ్ళనని ప్రమాణం చేస్తున్నానని తెలియచేసింది. పాప జీవితాన్ని, తల్లిదండ్రుల గౌరవాన్ని కాపాడిన వాసవి జాగృతి ఇంటర్నేషనల్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని వారి తల్లిదండ్రులు భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలియచేసారు.

## ఫౌండర్ మెంబర్స్ గా ముందుకు వచ్చిన వారిలో మరికొందరు



An.పేరకం వేణుగోపాలరావు
An.సంధ్యాదేవి
నార్తారాజపాలెం



An.దుర్గ ప్రసాద్
An.శాంతి
విశాఖపట్నం



An.తంగుటూరు మంజునాథ్
An.శృతి
తాడిపత్రి



An.ఆలమూరి అమర్‌నాథ్
An.వాణి
విజయవాడ

## డాక్టర్లతో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి అవగాహన సదస్సు

ఆర్యవైశ్యుల ఆత్మ గౌరవంతో ప్రారంభించిన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి అవగాహన సదస్సును ది.26-06-24 తేది బుధవారం ఉదయం విజయవాడలో లీలా గ్రాండ్ ఇన్ హోటల్ నందు 50 మంది ఆర్యవైశ్య డాక్టర్లతో నిర్వహిచడం జరిగింది. ఈ అవగాహన సదస్సును ఛార్టర్ గవర్నర్ An.ఆలమూరి అమర్‌నాథ్ గారి ఆధ్వర్యంలో, వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారి నిర్వహణలో దిగ్విజయముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య డాక్టర్లు సంస్థ మెంబర్‌షిప్ ద్వారా ఇచ్చేటువంటి వాసవి మాస్టర్ కార్డ్‌ను హాస్పటల్ నకు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సభ్యులు తీసుకువచ్చి ఉపయోగించినట్లయితే వారికి అన్ని విధాల సహాయసహకారాలను అందిస్తామని తెలిపారు. మంచి మనస్సుతో మన తోటి ఆర్యవైశ్యులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చిన డాక్టర్లను ఈ సందర్భముగా ఫౌండర్ అధ్యక్షులు An.తిరివీధి వేణుగోపాల్ గారు వారికి ధన్యవాదములు తెలిపారు. ఇదే రోజు సంస్థ పర్మినెంట్ ప్రాజెక్ట్ అడ్వైజర్, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులైన An.తొండెపు హనుమంతరావు గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.







## పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన వాసవి జాగృతి క్లబ్ VJF భీమవరం

వాసవి జాగృతి క్లబ్ VJF భీమవరం వారి ఆధ్వర్యంలో స్థానిక ఎలిమెంటరీ స్కూల్ నందు 8000 విలువ గల మైక్ సెట్‌ను మరియు కాలేజి ఫీజు నిమిత్తం పేద విద్యార్థినికి 10,000 రూ॥ల ఆర్థిక సహాయాన్ని శ్రీ ఆలపాటి హరినారాయణ, శ్రీ తటవర్తి మంగయ్య గార్ల సహాయంతో చేయడం జరిగింది.అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధి గా విచ్చేసిన శ్రీ వబిలిశెట్టి వెంకటేశ్వరరావు గారు కూడా ఆర్యవైశ్య వర్తకసంఘ భవనం తరపున 10,000 రూ॥లు మరియు క్లబ్ మెంబర్ అయిన An.కొత్త చంద్రశేఖర్ గారు 5,000 రూ॥లు అందచేసినారు. మొత్తంగా 25,000 రూ॥లు ఆ పేద విద్యార్థినికి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ An.నాగసూరి మురళీ మోహనరావు గారు, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి మరియు సభ్యులు పాల్గొన్నారు.



